నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,2 జనవరి 2025

భావన్నారాయణస్వామిని కుటుంబసమేతంగా దర్శించుకున్న

సూర్య ఉభయ గోదావరి జిల్లాల బ్యూరో కొమ్మన సతీష్

కాకినాడ రూరల్,మేజర్న్యూస్ : సర్పవరంలో వేంచేసివున్న శ్రీ భావన్నాయనాయణస్వామి ఆలయానికి సూర్య ఉభయ గోదావరి జిల్లాల బ్యూరో కొమ్మన సతీష్ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి,తీర్థ ప్రసాదాలు అందించారు.

ఏజెన్సీ ప్రజలంతా సుఖసంతోషాలతో గడపాలి

– నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యే శిరీష దేవి

రంపచోడవరం,మేజర్న్యూస్ : 2025 నూతన సంవత్సరంలో ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి అన్నారు. అలాగే ఈ సంవత్సరం మంచి వర్షాలు పడి పంటలు బాగా పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. బుధవారం రంపచోడవరంలోని రోడ్లు భవనాలశాఖ కార్యాలయం వద్ద ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో 2025 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ ముందుగా రంపచోడవరం నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు శాసనసభ్యురాలుకు బొకేలు, స్వీట్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మరి కొంతమంది నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా కేకులు కట్ చేసి ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవికు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రతీ గ్రామంలో ప్రజలందరికీ సకాలంలో వైద్య సేవలు, త్రాగునీరు, విద్యాభివృద్ధి, రహదారులు తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో ప్రజలకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతీ నెలా వివిధ రకాల సామాజిక పింఛన్లు ఒకటో తేదీన అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్, మాజీ శాసనసభ్యులు చిన్నం బాబు రమేష్, అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై. నిరంజీనీ దేవి, అనంత మోహన్, సలాది బాపిరాజు, సూర్యనారాయణరాజు, పల్లాల వెంకటరమణారెడ్డి, అన్ని మండలాలకు సంబంధించిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది శాసనసభ్యులు వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఎమ్మెల్యేను కలిసిన దేవీపట్నం నాయకులు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని రంపచోడవరం నియోజకవర్గం శాసనసభ్యురాలు మిరియాల శిరీషదేవి విజయభాస్కర్‌ను దేవీపట్నం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబు రమేష్, వంతల రాజేశ్వరి ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం తెలుగుదేశం మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్ రావు, రాష్ట్ర ఎస్సీ కార్యనిర్వాక కార్యదర్శి గోళ్ళ చంటిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవళం శివరామకృష్ణ, నియోజవర్గ టీడీపీ మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్(పండు), కీర్తి గంగరాజు, ఎస్సీ నాయకులు పల్లపాటి నాగేశ్వరరావు, మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లేటి కృష్ణమోహన్, కర్రి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించిన ఎంపీడీవో

ఆత్రేయపురం,మేజర్న్యూస్: ఆత్రేయపురం గ్రామంలో అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయ భవనాన్ని ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్.వెంకట రామన్, సర్పంచ్ గెడ్డం సుధాలు ప్రారంభించారు. గత ప్రభుత్వంలో ప్రారంభించి అసంతృప్తిగా వదిలేయడంతో ఇప్పటివరకు పాడైపోయిన హాస్టల్లో విధులు నిర్వహిస్తున్నారు. కొత్తగా నిర్మించిన భవనంలోకి వెళ్లడంతో గ్రామ సచివాలయ సిబ్బంది అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మోడరన్ విద్యాసంస్థల మ్యాగజైన్ విడుదల చేసిన ఆర్డీఓ అఖిల

రామచంద్రపురం,మేజర్న్యూస్ : పట్టణంలో మోడరన్ విద్యాసంస్థల మ్యాగజైన్ ని పట్టణ ఆర్డీఓ డి.అఖిల బుధవారం విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆర్డీఓ అఖిల మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మకను ప్రోత్సాహించేలా మ్యాగజైన్ ని రూపొందించడం మంచి ప్రయత్నం అన్నారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ గతములో ప్రతీ సంవత్సరం మ్యాగజైన్ రూపొందించడం జరిగేదని, మళ్ళీ ఈ సంవత్సరం ఆ సంప్రదాయం పునఃప్రారంభించడం సంతోషదాయకం అని అన్నారు. అనంతరం కాకినాడ వేగా జ్యువెలర్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు హుషారుగా సాగాయి. ఈ కార్యక్రవ ంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వేంకటేశ్వర్లు, ఇంటర్ కాలేజీ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్, అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరితో హైస్కూల్ హెడ్ మాస్టర్ ఎం.చిట్టిబాబు, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వైజర్ సి.హెచ్.శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

ఆదిత్యలో నూతన సంవత్సర వేడుకలు

కాకినాడ,మేజర్న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన బృందం మరియు వాలంటీర్లు నూతన సంవత్సరం సందర్భంగా ఆధ్యాత్మిక సేవలో పాల్గొన్నట్టు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు స్పందిస్తూ అందరికీ నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ తమ కళాశాల ఎన్.ఎస్.ఎస్ బృందం కళాశాలలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి స్వీట్స్ పంచి నూతన సంవత్సర వేడుకలను ప్రారంభించారని, అలాగే స్థానిక అచ్చంపేట పనసపాడు నందు గల ఇస్కాన్ నందు ఆధ్యాత్మిక సేవలో పాల్గొన్నట్టు ఆమె తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈనూతనసంవత్సరం అందరికీ ఆయురా రోగ్యాలు చేకూర్చాలని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్. కార్యనిర్వహణాదికారులు పి.సురేఖ దేవి, ఎమ్.శ్రీనివాస్, కె.నవ్య, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి మరియు అధిక సంఖ్యలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

హడావుడి లేకుండా నూతన సంవత్సర వేడుకలు సాధాసీదాగా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

– అదే కోవలో అధికార పార్టీ నాయకులు ఆకుల, కె.వి.

రావులపాలెం, మేజర్ న్యూస్ : మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ మరణానికి సంతాపంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతేడాది డిసెంబర్ ఇరవై ఆరు నుండి ఈ ఏడాది జనవరి 1 వరకు ఏడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించినందున,పార్టీ ఎమ్మెల్యేలు,మంత్రులు, అధికారులు వేడుకలలో కేక్ కటింగ్‌లు వంటి హడావుడికి దూరంగా ఉండి, ఒకరికొకరు కలిసి శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమం మాత్రమే చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను ఖచ్చితంగా, ఎలాంటి ఆటంకం లేకుండా పాటించాలని సూచనలను నాయకులు ఆచరించడంతో నాయకులు సఫలమయ్యారు. ఇదే తీరును ఆచరించి ఒకటో తేదిన నూతన సంవత్సరం సందర్భంగా అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఎటువంటి బొకేలు, కేకులతో రావద్దని పిలుపునివ్వడంతో అందరు పాటించడం విశేషం. మాములుగా ఐతే రావులపాలెం మండలం గోపాలపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఇంట ఉదయం ఐదుగంటలు నుండి వేదపండితులు ఆశీర్వాదంతో మొదలై రాత్రి వరకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ అన్ని ఏర్పాటులతో రాత్రి వరకు పూలబొకేలు, శాలువాలు, వందలాది కేక్ కటింగ్‌లతో నిమిషం ఖాళీ లేకుండా ఉండేది. కానీ నేడు సాదాసీదాగా శాలువాలు, బొకేలు, పండ్లు లేకుండా కేవలం శుభాకాంక్షలతో సరిపెట్టేసారు. అలాగే వచ్చిన వారి ప్రతి ఒక్కరికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం విందు పెట్టి పంపించేయడంతో సంతాప దినాలు సక్రమంగా ఆచరించారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన టీడీపీ రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి, కాపు రిజర్వేషన్ సమితి నాయకులు ఐనా ఆకుల రామకృష్ణ కూడా అదే కోవకు అనుసరించి సాధాసీదా వేడుకలు నిర్వహించి వచ్చిన ప్రతి ఒక్కరికి దగ్గరుండి భోజనం పెట్టి పంపించే ఏర్పాటు చేయడం కూడా విశేషం.అలాగే రావులపలేనికి చెందిన మాజీ డీసీఎంస్ చైర్మన్ కే.వి.సత్యనారాయణ రెడ్డి ఇంట కూడా నూతన సంవత్సర వేడుకలు సింపుల్ గానే నిర్వహించారు.

నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి – చిర్ల జగ్గిరెడ్డి

– గోపాలపురం చిర్ల స్వగృహం వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

రావులపాలెం, మేజర్ న్యూస్ : కొత్తపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి స్వగృహం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కలియుగ దైవం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ పండితులు అలాగే ఆలయ అధికారుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో జగ్గిరెడ్డి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందజేశారు. ఈ వేడుకల్లో కొత్తపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు, అధికారులు, ఉద్యోగులు,అలాగే జిల్లా నలుమూలల నుండి వేలాదిగా జనం పాల్గొని ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు ప్రసాదించాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

పేదల మధ్య నూతన సంవత్సర వేడుకలు క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేటలో కొంతమంది యాచకులను ఒకచోట చేర్చి వారి మధ్యలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరిగాయి కాకినాడ పట్టణానికి చెందిన పండు దివ్య దంపతులు ఆర్థిక సహాయంతో ఈరోజు మార్కెట్లో ఉన్నటువంటి వారికి అలాగే భిక్షాటన చేసుకునే వారికి బొమ్మలు తయారుచేసి దుర్భరమైన జీవితం గడుపుతున్న 50 మంది కి దుప్పట్లు,పళ్ళు, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్స్ ఈ నూతన సంవత్సరం సందర్భంగా వారికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా క్యాండిల్ యూత్ వాలంటీ ఆర్గనైజేషన్ చైర్మన్ జుత్తుక నాగేశ్వరరావు మాట్లాడుతూ ముందుగా వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇటువంటి వారికి ఎవరూ కూడా విషెస్ తెలియజేయరు కానీ ఈరోజు మంచి హృదయంతో వారికోసం కాకినాడ నుండి మన జగ్గంపేట వచ్చి పండు దివ్య దంపతులు చేతులమీదుగా వారి వారందరికీ కూడా ఈ యొక్క నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమం చేపట్టడం జరిగిందని అలాగే ప్రతి ఒక్కరు కూడా ఇటువంటి పండగ సందర్భాలలో కొంతమంది పేదవారిని గుర్తించి సంవత్సరానికి ఒకసారి అయినా ఇటువంటి వారికి విషెస్ తెలియజేసి వారికి కూడా సంతోషాన్ని ఇవ్వాలని ప్రతి ఒక్కరూ ఇటువంటి మంచి అలవాట్లను అలవర్చుకుని పది మందికి సహాయం చేసే దృక్పథం కలిగి ఉండాలని ఆయన తెలియజేశారు అలాగే పాస్టర్ సజ్జ జై జీవన్ కుమార్ గారు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని అలాగే కరోనా సమయంలో ఏకధాటిగా అనేకమందికి అల్పాహారము భోజనం కూడా అందించామని ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా దృక్పథం కలిగి ఉండాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్యాండిల్ యూత్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు కరుణ్ కుమార్,అడ్డాల రాజేష్, ప్రసాద్, నూకరాజు, తేజ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు రెండు నెలలు పొడిగింపు

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లాలో డిశంబరు 31వ తేదీతో గడువు ముగిసిన జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితిని ది.1.1.2025 నుండి 28.2.2025 వరకూ మరో రెండు నెలల పాటు పొడిగిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడేటేషన్ కమిటీ చైర్మన్ షణ్మోహన్ సగిలి బుధవారం ఆదేశాలు జారీ చేసారని సమచార, పౌరసంబంధశాఖ, డిప్యూటీ డైరక్టర్, కాకినాడ డి.నాగార్జున తెలిపారు. ఈమేరకు పొడింపు సౌకర్యం పొందు నిమిత్తం డైరక్టర్, సమాచార పౌరసంబంధ శాఖ, విజయవాడ వారు నిర్ధేశించిన విధంగా జిల్లాలోని మీడియా సంస్థలు తమ తమ సంస్థలలో ది.1.1.2025 నుండి 28.2.2025 వరకూ మీడియా అక్రిడిటేషన్లు కొనసాగించదలచిన జర్నలిస్ట్‌ల జాబితాలను తమ కార్యాలయంలో అందజేయాలని, అలాగే సదరు జాబితాలలో పేర్కొన్న జర్నలిస్టులు తప్పనిసరిగా వారి 2023-24 అక్రిడిటేషన్ కార్డులపై వాలిడిటీ ఎక్స్‌టెన్షన్ స్లిప్పులు తమ కార్యాలయంలో వేయించుకోవాలని డిడి నాగార్జున తెలియజేసారు. జనవరి 2వ తేదీ ఉదయం నుండి జాబితాలు అందిన జర్నలిస్టులకు ఈ స్లిప్పులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగంచుకోవాలని ఆయన కోరారు.

జనసేన జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు

జగ్గంపేట,మేజర్న్యూస్: జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు బుధవారం నూతనసంవత్సరం పురస్కరించుకుని కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామం లోని జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ స్వగృహానికి విచ్చేసి రమేష్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గం లోని గోకవరం, గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలాల నుంచి భారీ సంఖ్యలో జనసేన కార్యకర్తలు హాజరయ్యారు. విచ్చేసిన కార్యకర్తలు, ప్రజలందరికీ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రజలందరికీ అన్ని రకాలుగా కలిసి రావాలన్నారు. కూటమి ప్రభుత్వం ద్వారా ఈ సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజలందరికీ మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

ఆత్రేయపురం,మేజర్న్యూస్ : మండలంలోని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కుండా అన్నపూర్ణ, ఎంపిడిఓ బి.కే.ఎస్.ఎస్. వెంకట్రామన్, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ఇంటి వద్ద,జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైయస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు ఇంటి వద్ద, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యనిర్వాక కార్యదర్శి ముల్లపూడి భాస్కరరావు ఇంటి వద్ద, అలాగే ఆయా గ్రామాల సర్పంచులు ఇంటి వద్ద వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వీరిని అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఐటీడీఏ వద్ద స్కూలు శానిటేషన్ కార్మికులు ధర్నా

రంపచోడవరం, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం రోజు స్కూలు శానిటేషన్ కార్మికులు ఆకలితో పస్తులు ఉండాల్సిన పరిస్థితులు నెలకున్నాయని స్కూలు శానిటేషన్ కార్మికుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కె.శాంతిరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో స్కూలు శానిటేషన్ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ రంపచోడవరం ఐటీడీఏ వద్ద బుధవారం ధర్నా చేశారు. అనంతరం ఐటీడీఏ ఏపీవో డి.ఎన్.వి.రమణకు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా స్కూలు సానిటేషన్ కార్మికుల జిల్లా గౌరవ అధ్యక్షులు కే.శాంతి రాజు మాట్లాడుతూ పాఠశాలల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతూ పిల్లల అనారోగ్యానికి గురి కాకుండా శ్రద్ధతో పనిచేస్తున్నటువంటి స్కూలు శానిటేషన్ కార్మికులకు నెలల తరబడి వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో నూతన సంవత్సరం రోజున కుటుంబాలు పిల్లలతో పస్తులు గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆరు నెలల బకాయి వేతనాలలో జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల వేతనాలు చెల్లించిన వారిలో కొంతమంది శానిటేషన్ కార్మికులకు పడి మరి కొంతమందికి మూడు నెలల వేతనాలు పడకపోవటంతో ఆందోళన చెందుతున్నారన్నారు. తక్షణమే బకాయి పడ్డ ఆరు నెలల వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏపీఓకు కార్మికులందరు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్ల యూనియన్ నాయకులు టి.రాజమణి, పి.లక్ష్మీ ప్రసన్న, కుమారి, కోసు విజయలక్ష్మి, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

టీడిపి కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సామ్యూల్ జవహర్ నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని అభిమానుల ఆనందోత్సవాల మధ్య కేకలు కట్ చేసి అందరికీ అందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు కొవ్వూరు నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి వీర రాఘవులు, మాజీ ఏఎంసీ చైర్మన్ వేగిచిన్న, పసలపూడి సుభాష్ చంద్రబోస్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో జనవరి ఫస్ట్ వేడుకలు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి యేసుక్రీస్తు ప్రార్థన మందిరంలో జనవరి ఫస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బీసీ కాలనీ లోఉన్న ప్రార్థన మందిరంలో పాస్టర్ దొమ్మేటి ఇమానుయేలు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. 2025సంవత్సరం దేవుడు మీ కిచ్చాడు కాబట్టి క్రీస్తు క్రియలో రూపంగా మానవులను ప్రేమించాలని డి.ప్రిన్స్,శృతి లు బోధించారు. 2024అంతా నడిపించే దేవుడు గా యేసు క్రిస్తు వున్నాడని శృతి బోధించింది. పేదలకు పాస్టర్ ఇమేనియేలు,జి ప్రసాద్ దుస్తులు పంపిణి చేశారు. అనంతరం భక్తులు విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ,కనిగిరి రాజుబాబు,వజ్రపు సౌందర్య,సంఘ సభ్యులు వున్నారు.

ప్రజా సంక్షేమమే జనసేన లక్ష్యం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కొవ్వూరు నియోజకవర్గ ప్రజలకు,అధికారులకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు కంట మని రామకృష్ణ,జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, సూర్యదేవర రంజిత్ కుమార్, కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాని రామకృష్ణ, కొవ్వూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవో బంగ్లాలో నూతన సంవత్సర వేడుకలు

రంపచోడవరం, మేజర్న్యూస్ : రంపచోడవరం ఐటీడీఏ పీవో బంగ్లాలో బుధవారం 2025 నూతన సంవత్సరం వేడుకలు జరిగాయి. మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మరణంతో వారంరోజులు సంతాప దినాలు ప్రకటించిన నేపథ్యంలో నూతన సంవత్సర కార్యక్రమం ఘనంగా నిర్వహించలేదు. అయితే ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, వచ్చిన వారు నిరాశ చెందకుండా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఐటిడిఏ అధికారులు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఐటిడిఏ పిఓ కట్టా సింహాచలంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిఓ సింహాచలం మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలని, ఈ సంవత్సరం మంచి వర్షాలు పడి పంటలు బాగా పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి నివాస గృహం ఆవరణలో ఏజెన్సీలో వివిధ శాఖల అధికారులతో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ముందుగా ఈ ప్రాంత ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వివిధ ప్రజా ప్రతినిధులు ప్రాజెక్ట్ అధికారి వారి దంపతులకు బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ప్రతీ గ్రామంలో నెట్వర్క్ సేవలు, ప్రజలందరికీ సకాలంలో వైద్య సేవలు, త్రాగునీరు, విద్యాభివృద్ధి, రహదారులు ఏర్పాటు చేయుటకు కృషి చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. ఏజెన్సీలోని ముఖ్యంగా మారుమూల గ్రామాలకు రహదారులు ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయుచున్న అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో అందజేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీ ఓ జనరల్ డి.ఎన్.వి.రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, జిసిసి డివిజనల్ మేనేజర్ జి.పార్వతీశ్వరరావు, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏరియా ఆసుపత్రి ఆర్ఎం వెంకట ఇందిరా, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ శేషారెడ్డి, పిహెచ్ఓ చిట్టిబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, సుబ్బయ్య, తాసిల్దార్లు కరక సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాసరావు, పి.రామకృష్ణ, బాలాజీ, పిఏఓ రాంబాబు. ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్రావు దొర,అన్ని మండలాలకు సంబంధించిన తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వివిధశాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

హైందవ శంఖారావానికి తరలి రండి

– మండలంలో ప్రచారం, కరపత్రాలు పంపిణీ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్: ఈ నెల 5న విజయవాడలో నిర్వహించ నున్న హైందవ శంఖారావం భారీ బహిరంగ సభకు హిందువులంతా తరలి రావాలని మండలంలో బైకులు పై ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వి హెచ్ పి ఆధ్వర్యంలో బుధవారం జడ్డింగి ఎస్సీ ఎస్టీ హక్కుల వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు కొంగర బాబ్జి దొర ఇంటి నుండి రాజవొమ్మంగి వరకు ప్రచారం నిర్వహించారు. మన గుడి కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్నఈ కార్యక్రమానికి ఈ నెల 4 రాత్రి నుండే బస్సులు బయలుదేరనున్నట్లు వి హెచ్ పి, సమరసిత ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి వెళ్లే హిందూభక్తులు ముందుగారూ 500 చెల్లించి టికెట్ బుక్ చేసుకోవాలన్నారు. జడంగి కి చెంది కాళ్లకూరి రాంబాబు కాంటాక్ట్ నెంబర్ 949 00 86813, రాజవొమ్మంగి కి చెంది బి వి ఎస్ ఎన్ గుప్తా నెంబర్ 944 138 5848కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమరసిత ఫౌండేషన్ సభ్యులు సలుమూర్తి విశ్వనాథ్ రెడ్డి, కాళ్లకూరి రాంబాబు, వి హెచ్ పి నుండి బి వి ఎస్ ఎన్ గుప్తా, పాల్ బాబు, వనవాసి కళ్యాణ్ నుండి అర్చక స్వాములు పూ సం మల్లు దొర, కోసూరు సుబ్రహ్మణ్యం, కాకర అర్జున్, ఈ మని నరసింహ మూర్తి, కోసూరు పండబ్బాయి, బిజెపి మండల జనరల్ సెక్రెటరీ చిల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో లొదొడ్డి, చికిలింత, కొమరాపురం, దుర్గానగర్, జడ్డంగి, దూసరపము, రాజవొమ్మంగి గ్రామాలకు చెందిన భక్తులు ర్యాలీగా వచ్చి కరపత్రాలు అందచేశారు.

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా జనసేన పార్టీ కృషి

కొవ్వూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుందని కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కొవ్వూరు డి.ఎస్.పి జి. దేవకుమార్ ను ఆ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారా రానున్న రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని సంక్షేమ కార్యక్రమాలు కూడా పేద ప్రజలకు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంగుమళ్ల స్వామి, కొవ్వూరు పట్టణ నాయకులు పోలిశెట్టి శివ, జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి పేపకాయల సతీష్, కొవ్వూరు మండలం ప్రధాన కార్యదర్శి మైగాపుల బాలకృష్ణ, వేములూరు గ్రామ అధ్యక్షులు మజ్జి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పంటలకు నీరు లేక అన్నదాత కన్నీరు

– తమ పంటలకు నీరు ఇప్పించాలని వేడుకుంటున్న రైతులు

– భోగాపురం గ్రామంలో నీరు లేక బీటలు వారిన పంట పొలాలు

పిఠాపురం, మేజర్ న్యూస్ : చంద్రుడిపై కాలు పెట్టగలిగే అంత టెక్నాలజీ మన దగ్గర ఉన్నా... అన్నదాతకు పంటలు పండించేందుకు సమృద్ధిగా నీరు అందివ్వలేకపోవడం ఆవేదన కలిగించే అంశం. పంటలు పండించేందుకు చుక్కనీరు లేక, బీడువారిన తమ పంట పొలాలను చూసి అన్నదాతలు కన్నీరు పెట్టుకుంటున్నారు. పిఠాపురం మండలం భోగాపురం గ్రామంలో ఏలేరు కాలువ చెంతనే ఉన్న తమ పొలాలకు నీరు దక్కక పచ్చని పంట పొలాలు బీడు వారుతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం తాము ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నామని, అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా... సమృద్ధిగా నీరు అందించే దిశగా చర్యలు చేపట్టడం లేదని, అధిక శాతం మంది కౌలు రైతులుగా ఉన్నామని, పెట్టుబడులు పెట్టిపంటలు వేసి నీటి కోసం ఎదురుచూసే పరిస్థితులు ఉన్నాయని తద్వారా కౌలు రైతులమంతా తీవ్రంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. పిఠాపురం మండలంలో గల ఏలేరు కాలువ (గొర్రె కండి) కాలువపై భోగాపురం గ్రామంలో సుమారు 300 ఎకరాల ఆయకట్టు ఉంది. వేలేరు కాలువల ద్వారా ఈ నేరు రాపర్తి గ్రామంలో గల చెరువులకు చేరి అనంతరం భోగాపురం గ్రామంలో గల పంట పొలాలకు చేరుకోవాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఎక్కడ సజావుగా సాగడం లేదని రైతుల వాదన. వంతుల వారీగా ఏలేరు కాలువ ద్వారా నీరు విడుదల చేసినా చివరి రోజు వరకు తమకు నీరు అందడం లేదని, నీరు వస్తుంది అన్న ఆశతో తాము నారుమడులు వేస్తున్నామని, నీరు సకాలంలో చేరకపోయేసరికి తమ పొలాలు ఎండిపోతున్నాయని, తద్వారా ప్రతి సంవత్సరం మేము తీవ్ర నష్టాలు చూడాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాము కోటి ఆశలతో ఉన్నామని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం స్థానిక ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ తమ సమస్యపై దృష్టి సారించి నీటిని సమృద్ధిగా వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నామనిభోగాపురం గ్రామ రైతులు చేతులు జోడించి వేడుకుంటున్నారు.

పెరవలి పోలీస్ స్టేషన్‌కు అత్యున్నత పురస్కారం

– జిల్లాలో ఉత్తమ పోలీస్ స్టేషన్‌గా పెరవలి ఎంపిక

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి పోలీస్ స్టేషన్కు డిసెంబర్ 31వ తేదీ మంగళవారం తూర్పుగోదావరి జిల్లాఎస్.పి డి.నరసింహకిషోర్ అత్యున్నత పురస్కారం ట్రోఫీ అందజేశారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన క్రైమ్ మీటింగ్ లో పెరవలి పోలీస్ స్టేషన్ ఆవరణ నిర్వహణకు, రికార్డులు మరియు కేసుల పురోగతి, పిర్యాదుల స్వీకరణ తదితర విషయాలపై జిల్లాలోని అత్యున్నత ప్రగతిని కనబరిచిన పోలీస్ స్టేషన్ గా గుర్తించి జిల్లా స్థాయిలో పెరవలి పోలీస్ స్టేషను మొట్ట మొదటి స్థానం ఇచ్చి మెమెంటోతో పెరవలి పోలీస్ స్టేషన్ ఎస్ఐ యం వెంకటేశ్వర రావుని సత్కరించారు, పెరవలి పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందిం చినారు.

శ్రీ సత్య దేవుని నిత్య అన్నదాన పథకానికి రూ 1,00,000/-విరాళం

అన్నవరం, మేజర్ న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి వేట్లపాలెం వాస్తవ్యులు ఎ శైలంద్రునాథ్, పద్మావతి లక్ష రూపాయలు చెక్కు రూపంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు కు అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో మే నెల 18వ తారీఖున అన్నదానం జరిపించాలని దాత కోరినారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

శ్రీ సత్యదేవుని కుటుంబ సమేతంగా దర్శించుకున్న చాగంటి కోటేశ్వరరావు

అన్నవరం, మేజర్ న్యూస్ : అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం చాగంటి కోటేశ్వరరావు దంపతులు శ్రీ స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం అధికారులు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

కొవ్వూరు,మేజర్న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పట్టణాన్ని అపారిశుద్ధ్య రహిత పట్టణంగా తీర్చిదిద్దడంలో ప్రజలు భాగస్వాములు కావాలని కొవ్వూరు పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. బుధవారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కొవ్వూరు పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భావన రత్నకుమారి మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని ఆశీర్వాద బలంతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో దివ్య సౌభాగ్యమానంగా వెలగాలని ఆకాంక్షిస్తూ కొవ్వూరు పట్టణ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టీ.నాగేంద్ర కుమార్, మాజీ కౌన్సిలర్ భావన రాజేష్, మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని ప్రజలు పాల్గొన్నారు.

మానవతా దేవాలయం విశ్వవిజ్ఞాన ఆధ్యాత్మిక పీఠం

– పీఠాధిపతి ఉమర్ ఆలీషా

పిఠాపురం, మేజర్న్యూస్ : జీవితం యొక్క అర్థాన్ని పరమార్థంగా మార్చుకునే మహోన్నత దేవాలయం విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అని పీఠాధిపతి ఉమర్ అలీషా అన్నారు. 1 జనవరి 25 బుధవారం ఉదయం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో పీఠాధిపతి ఉమర్ ఆలీషా అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆంగ్ల నూతన సంవత్సర మహాసభ ను ఉద్దేశించి ప్రసంగించారు. పీఠాధిపతి ఉమర్ ఆలీషా మాట్లాడుతూ.. మానసిక వ్యవస్థ ను నియంత్రించి, యువత నిరాశ, నిస్పృహకు లోను కాకుండా, మానవ జీవన తత్వం సవ్య దశలో మనుగడ సాగించే అవకాశం ఏర్పడు చున్నది అని అన్నారు. మానవ కల్యాణం కొరకు ఉపయోగ పడే, చిన్నారులకోసం తాత్విక బాల వికాస్, యువత కోసం తాత్విక యువ వికాస్ నిర్వహిస్తుమన్నారు. మానవాళిలో ఆధ్యాత్మిక, తాత్విక జ్ఞాన జ్యోతులను ప్రజ్వలింప చేసి, విశ్వ మానవ శాంతి కోసం, ప్రతీ ఒక్కరిలో మానవత్వపు విలువలు వికసింప చేస్తున్నామని తెలిపారు. తాత్విక బాల వికాస్ విద్యార్థులు అభినవ చంద్రిక, లిఖిలా ఉమామహేశ్వరీ , అమరనాథరెడ్డి, సంహిత, ఉర్విషా ప్రసంగాలు సభికులను అలరించాయి. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ ఎన్. రామ గోపాల వర్మ డ్రోన్ పైలెట్ శిక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించి, యువత ఉపాధి అవకాశాలు సభకు వివరించారు. సెంట్రల్ కమిటీ సభ్యులు ప్రసాద వర్మ, పీఠం కన్వీనర్ పేరూరు సూరిబాబు పీఠం విశ్వ వ్యాప్తికి 72 విభాగాల్లో సభ్యుల సేవా సహకారం కోరారు. 2025 సంవత్సరానికి సంగీత స్వర నిధి యేడిద సుబ్రహ్మణ్యం స్మారక సంగీత శిరోమణి అవార్డును ఇద్దరు ప్రముఖ సంగీత సేవకులు ఎమ్. ముకుంద ప్రవీణ్, శ్రీమతి ఉమామహేశ్వరి దంపతులకు రూ 25 వేల నగదు, ప్రశంశ పత్రములు, మెమెంటోస్ బహూకరి%శీ%చి ఘన%శీ%గా సత్కరించారు. 2025 క్యాలెండర్ డైరీలోని ఆవిష్కరించారు. మహిళకు ఒక కుట్టు మిషన్ బహుకరి%శీ%చారు. ఉమా లతాశ్రీ ఈ కార్యక్రమానికి సహకరించారు. సెంట్రల్ కమిటీ సభ్యులు ఏవివి సత్యనారాయణ, పింగళి ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నూతన సంవత్సర పుణ్య కాలంలో 126 మందికి పీఠాధిపతి మహా మంత్రం ఉపదేశించారు.

జ్యోతుల చంటి బాబు క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుక

జగ్గంపేట, మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జ్యోతుల చంటి బాబు క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. నియోజకవర్గంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చంటి బాబు కార్యాలయానికి చేరుకుని అయనకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పార్టీ నాయకులు చంటిబాబు చే కేక్ లు కట్ చేయించారు. ఈ సంధర్భంగా చంటి బాబు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రతీ ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

శ్రీ సత్యదేవుని కుటుంబ సమేతంగా దర్శించుకున్న జ్యోతుల నెహ్రూ

అన్నవరం, మేజర్ న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం జ్యోతుల నెహ్రూ కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారిసన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం నిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారి చిత్రపటం ప్రసాద్ అందజేశారు.

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ

– జ్యోతుల నెహ్రూకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

జగ్గంపేట,మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవుల ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు పలువురు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అన్నవరం సత్యనారాయణ స్వామి వారి వ్రతం నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటల నుండి ప్రజలకు అందుబాటులో ఉన్నారు. ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, పెద్దాపురం ఆర్డీవో, పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు, కాకినాడ జిల్లా ఎలక్ట్రికల్ ఎస్సీ డోమ పిడి, పెద్దాపురం, కోరుకొండ సబ్ డివిజన్ లోని ముఖ్య అధికారులు, జగ్గంపేట నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, జిల్లాలోని వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా టిడిపి నాయకులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చారు.

సూర్య-2025 క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి

ఏలూరు, మేజర్ న్యూస్ : నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఏలూరు లోని కలెక్టర్ కార్యాలయంలో నూకారపు సూర్య ప్రకాశరావు మార్గదర్శకత్వంలో 14 ఎడిషన్లతో, రెండు తెలుగు రాష్ట్రాల్లో గత 18 సంవత్సరాలుగా వెలువడుతున్న 'నేటి దినపత్రిక సూర్య' 2025 సంవత్సర క్యాలెండర్, 2025 అఫీషియల్ డైరీ ని జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్య యాజమాన్యానికి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని పాత్రికేయులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సూర్య దినపత్రిక మరింతగా దినదిన ప్రవర్ధమానమై, ప్రభుత్వానికి–ప్రజలకు వారధిగా నిలిచి, జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, జిల్లా ప్రభుత్వ యంత్రాంగానికి తగిన సహకారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యూరో ఇంచార్జ్ కె.బాలశౌరి, సూర్య జిల్లా మేనేజర్ అండ్ స్టాఫ్ రిపోర్టర్ పసుమర్తి రాము, రిపోర్టర్లు దండే దొరబాబు, మదన పౌలు రాజు, కాటిక ఏలియా తదితరులు పాల్గొన్నారు.

వెలవెలబోయిన నూతన సంవత్సర వేడుకలు

రావులపాలెం, మేజర్ న్యూస్ : కొత్త సంవత్సరం వస్తుంది అంటే ఆ ఆనందం ఉత్సాహం వేరు. ఆ వేడుకను ఉత్సహంగా జరుపుకునేందుకు ఆ వ్యక్తి ముప్పైవ తేదీ నుండే అన్ని ఏర్పాట్లు చేసుకుంటాడు. కొత్త బట్టలు, కొత్త వస్తువులు, కొత్త వాహనాలు ఇలా ప్రతి ఒక్కరు ఏదోకటి ఏదో విధంగా ప్లాన్ చేసుకుంటారు. పేద, మధ్య తరగతి, ధనిక అని తేడా లేకుండా ఏర్పాట్లు చేసుకుంటారు. ఆ ఏర్పాట్లు కోనసీమ ముఖద్వారంలో భారీగా ఉండేవి. కానీ ఈ ఏడాది ఎక్కడా కూడా ఆ ఆనవాలు కనిపించలేదు. కారణం ప్రజలు దగ్గర సొమ్ము లేకుండా ఉండడమే. జనవరి ఫస్ట్ అంటే ముందు రోజు డిసెంబర్ ముప్పై ఒకటిన బట్టలు షాప్‌లు, మోటార్ వాహనాలు షోరూంలు, రెస్టారంట్‌లు కిటకిటలాడేవి. కానీ ఇవేవి ఎక్కడ కానరాకపోయేసరికి వ్యాపారస్తులు డీలాపడ్డారు. ముఖ్యంగా రెస్టారంట్ నిర్వాహకులు బాగా డీలాపడ్డారు. ప్రత్యేక ప్యాకేజీ లతో భారీగా అమ్మకాలు సాగించే వారు. ముఖ్యంగా ఇక్కడ హైదరాబాద్ బియ్యాన్ని తరువాత కుండా బిర్యానీ అనేది మంచి ఫేమస్. ఆ ఫేమస్ బిర్యానీ కోసం ఉభయగోదావరి జిల్లాలతోపాటు, బస్సులలో ఇతర జిల్లాలకు తీసుకెళ్లి బంధువులకు, స్నేహితులకు, అధికారులకు అందించి రుచి చూపించే అంత ఫేమస్. ఇలా అనేక రెస్టారంట్ వంటకాలకు ఫేమస్ ఐనా నిన్నటిరోజు వారు అనుకున్న లక్ష్యాన్ని సగం కూడా అమ్మకాలు సాగలేదని చెబుతుండడం విశేషం. ఏమిటి కారణాలు అని వారిని అడిగితే ప్రజలు దగ్గర సొమ్ములేదని, జగన్ ప్రభుత్వంలో ఏదో స్కీమ్ పేరుతో బటన్ నొక్కితే ఆ సొమ్ము మార్కెట్‌కి చేరేది, ఆలా ప్రతిఒక్కరికి ఏదో రూపేణా లబ్ది పొందేవారు, వారు ఆ సొమ్ముతో వెండి పట్టిలకో, బట్టలకు, కిరానా సామాన్లుకు మహిళలు కేటాయించుకునేవారు. అదే కొంతమంది పురుషులు పథకానికి వచ్చిన సొమ్ముతో కొంత జోడించి సెకండ్ హాండ్స్ బైక్, చిన్న చిన్న వాహనాలు కొనుక్కునేవారు. కానీ నేడు ప్రభుత్వం మారడంతో ఒక్క పథకం లేదు, జనాలు నైరాశ్యంతో ఉన్నారు. వరి ధాన్యాలు సొమ్ము రాలేదు, దాంతో మా వ్యాపారాలు డీలా పడ్డాయి అని పేర్కొంటున్నారు.